సురవరం బహుముఖ ప్రజ్ఞాశాలి..

- ఆయన ఒక వర్గానికి పరిమితం కాదు
- సురవరం ప్రతాపరెడ్డి జయంతి
- వేడుకలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్
- హాజరైన సురవరం కుటుంబ సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 28 ప్రభాతవార్త : సురవరం ప్రతాపరెడ్డి ఒక వర్గానికి ప్రాంతానికి పరిమితమైన వారు కాదని, ఆయన జీవిత చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఆయన విగ్రహానికి సురవరం ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులు సురవరం కపిల్, నివేదికతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. ప్రతాప్‌రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని చెప్పారు. తెలంగాణలో కవులే లేరని చెప్పిన రోజున 350కి పైగా కవులతో కూడిన గోల్కొండ కవుల సంచిక ప్రచురించి విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారని అన్నారు. తెలంగాణ సాహిత్యానికి జాతీయ స్థాయిలో సురవరం ప్రతాప్‌రెడ్డి గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో కీలకంగా వ్యవహరించారని చెప్పారు. కార్యక్రమంలో రైతు సమితి డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్లు గణేష్, అనంతరెడ్డి, పటేల్ ప్రవీణ్, రామలక్ష్మణ్, సీనియర్ నాయకులు గిరిధర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ యాదవ్, నవకాంత్, కరుణాకర్‌గౌడ్, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సురవరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కె. శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది

వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి మే 28 ప్రభాతవార్త : జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను వనపర్తి జిల్లాలో గనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసి)లోని జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని , ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లపై చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9:30 గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని చెప్పారు. మండల కార్యాలయాల్లో , గ్రామ పంచాయతీల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బాధిత కుటుంబాలకు

భరోసాగా ఉంటా:ఎమ్మెల్యే

బిజినేపల్లి,మే 28 ప్రభాతవార్త : అకాల విపత్తుతో నష్టపోయిన ప్రతి గిరిజన కుటుంబానికి భరోసాగా ఉంటానని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం గాలివాన సృష్టించిన బీభత్సానికి నష్టపోయిన గిరిజన కుటుంబాలను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మాన్యానాయక్ తండాలో ఇంటి రేకులు లేచిపోయి నిర్వాసితులుగా మారిన రాత్లావత్ ఆంజనేయులు కేతావత్ భీముడు వర్త్యవతు నాను కుటుంబాలను పరామర్శించి అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి అండగా ఉంటామని త్వరలోనే బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేతావత్ భీముడు రాత్లావత్ హనుమంతు అలివేల ఆంగోత్ చంద్రియ, పాండు, లక్ష్మణ్‌లకు చెందిన కోళ్ల ఫారాలు ధ్వంసం కావడంతో ప్రభుత్వం నుండి అంచనాలు వేసి పరిహారం అందేలా చూస్తానని మాటిచ్చారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గిరిజన కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని భరోసా కల్పించారు. తహసిల్దార్ శ్రీరాములుతో ఫోన్‌లో మాట్లాడి సాయంత్రంలోగా నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపాలని కోరారు. మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారంలో మగ్గుతున్నామని గిరిజనులు సమస్యను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే విద్యుత్ ఏఈకి ఫోన్ చేసి సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. తండాలో త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని విద్యుత్ లేకపోవడంతో పాములు, తేళ్ల మధ్య జాగారం చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకుపోయారు. సాయంత్రంలోగా తాత్కాలికంగా విద్యుత్ సరఫరా చేయాలని, గురువారంలోగా పూర్తి స్థాయిలో విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు సరిచేయాలని విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాన్యనాయక్, అమృత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ధర్మానాయక్, గౌడియలాలు, ఆంజనేయులు, రామకృష్ణ, వినీత్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, కరుణాకర్, తిరుపతయ్య, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

ఈదురుగాలులతో నష్టపోయిన గిరిజనులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

ఆర్టీఏ కార్యాలయంలో అవినీతి..

- ముగ్గురు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా వ్యవహారం..
- అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే28, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ ఆర్టీవో కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు చేత లైసెన్స్ వాహనాల రిజిస్ట్రేషన్ వంటి వ్యవహారాలు నడుస్తున్నాయన్న సమాచారం మేరకు ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ డీఎస్పీ కృష్ణాగౌడ్ తెలిపారు. ఈమేరకు మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ముగ్గురు వ్యక్తులు అనధికారికంగా డ్రైవింగ్ లైసెన్స్ జారీ విషయంలో, రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు చేపడుతున్నారని -మిగతా2లో..

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

- పటిష్టమైన భద్రత కల్పించాలి
- ఈసీఐ నిబంధనలను పాటించాలి
- ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- కౌంటింగ్ ఏర్పాట్లపై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, గద్వాల ప్రతినిధి,మే 28 ప్రభాతవార్త : వచ్చేనెల (జూన్4) నాలుగో తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాల ద్వారా కౌంటింగ్ హాల్‌లో ప్రతిదీ రికార్డు అవుతుందని సిబ్బంది, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోన తన కార్యాలయం నుంచి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, పోలీస్ కమిషనర్‌లు, ఎస్పీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబ నగర్ సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్, ఏఆర్‌ఓలు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ తదితరులు విడియె కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

విసిలో మాట్లాడుతున్న వికాస్‌రాజ్

హాజరైన కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ , అదనపు కలెక్టర్లు, అధికారులు

కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై వికాస్‌రాజ్ దిశా నిర్దేశం చేశారు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ చిన్న పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాలుగో తేదీన ఉదయం 8 గం.ల నుంచిఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఈవిఎంల ఓట్లు ఒకేసారి లెక్కించారని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ త్వర త్వరగా చేపట్టాలని, జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఫలితాల ప్రకటన కోసం మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్ల వారిగా ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని, అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ఫలితాలను ప్రకటించాలని పేర్కొన్నారు. తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ల వద్ద మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేయరాదని, ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ పాదర్శకంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ బయట ఫలితాలు తెలిసేలా ఎల్‌ఈడిఇ స్క్రీన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి నిబంధనల ననుసరించి వి.వి. ప్యాట్స్‌నుంచి ఓటరు స్లిప్పులను తప్పనిసరి లెక్కించాలని ఆదేశించారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది సెల్‌ఫోన్లు, కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు సైతం అనుమతి లేదని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం సిబ్బంది, ఏజెంట్లను కౌంటింగ్ హాల్లోకి పంపించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యం ఉండేలా పకడ్బందీ చర్యలు - మిగతా3లో..

వీసీలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఉన్నతాధికారులు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న గద్వాల కలెక్టర్, అదనపు కలెక్టర్

ప్రాణం తీసిన ఈత సరదా..!

నీట మునిగి ముక్కుపచ్చలారని చిన్నారుల మృతి

మిన్నంటిన కుటుంబీకుల రోదనలు

బిజినేపల్లి,మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మహబూబ్ అలీ చిస్తీ దర్గా సమీపంలోని నీటికుంటలో మునిగి ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. జడ్చర్ల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మతిన్ కుటుంబ సభ్యులు బిజినపల్లి సొంత గ్రామం కావడంతో దర్గా వద్ద కందూర్ చేసేందుకు వచ్చారు. అప్పటిదాకా దర్గా వద్ద పూజల్లో పాల్గొన్న చిన్నారులు భోజనం అనంతరం సమీపంలోని నీటికుంట వద్దకు వెళ్లి ఈత కొట్టేందుకు ప్రయత్నించారు. ఇంతలో మతిన్ కుమారుడు మహ్మద్ పుర్ఖాన్ (10), అజ్మల్ కుమారుడు మహ్మద్ హుస్సేన్ (11)ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందారు. వీరితో పాటు మరో బాలుడు నీట మునుగుతుండగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న కుటుంబీకులు స్పందించి చిన్నారిని ప్రాణాలతో కాపాడారు. పుర్ఖాన్, హుస్సేన్‌లను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించే ప్రయత్నం చేసిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిన్నారుల మృతితో ఆసుపత్రి ప్రాంగణం కుటుంబీకుల రోదనలతో మిన్నంటాయి. చిన్నారుల మృతి సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది.

నీట మునిగి మృతి చెందిన పుర్ఖాన్

మృతి చెందిన మహ్మద్ హుస్సేన్

కర్ణాటక బస్సు, బైక్ ఢీ

- ముగ్గురు దుర్మరణం - నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో ఘటన

మక్తల్,మే 28 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ దండుమూల మలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తన స్నేహితుడైన విడియో గ్రాఫర్ తల్లి మరణవార్త విన్న ఇద్దరు స్నేహితులు అంత్యక్రియల కోసం వెళ్తుండగా దండు మూలముపు వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మక్తల్ నుంచి ఫొటో, వీడియో గ్రాఫర్స్ రాఘవేంద్రచారి(30), మున్నూరు వెంకటేష్(25) మరో యువకుడితో కలిసి ధన్వాడ మండలం పూసల్‌పాడ్ గ్రామంలో వీడియో గ్రాఫర్ రవి తల్లి అంత్యక్రియలకు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. మక్తల్ పట్టణ శివారులోని దండు వద్దకు రాగానే కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో రఘు, మున్నూరు వెంకటేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. తీవ్ర గాయాల పాలైన మరో యువకుడు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

తేలని హత్య మిస్టరీ..!

- దృశ్యం సినిమా
- తలపిస్తున్న శ్రీధర్ రెడ్డి హత్య..
- నాయకుల పరామర్శతో రాజకీయ ప్రకంపనలు
- ఒకరిపై ఒకరు సోషల్ మీడియాలో
- తారాస్థాయిలో విమర్శలు

వీపనగండ్ల మే 28 ప్రభాతవార్త : ఇటీవల జరిగిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అనుచరుడిగా చెప్పుకుంటున్న చిన్నంబావి మండలం లక్షింపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్య ఉదాంతం మిస్టరీగా మారిందని చెప్పవచ్చు అయితే ఈ హత్య ఉదాంతం వెనుక ఎవరు ఉన్నారనే అంశాన్ని హత్య చేసింది ఎవరు అనే దాన్ని ఇప్పటివరకు దాన్ని గుర్తించకపోవడం శోచనీయం ఈ హత్యను ఒకసారి పరిశీలిస్తే ఇది మొత్తం దృశ్యం సినిమా మాదిరిగా తలపిస్తున్నది అందులో కూడా మర్డర్ చేసినటువంటి వ్యక్తి సినిమా ముగింపు వరకు బయటకి రాడు ఆ హత్యలను పోలీసులు ఆ సినిమాలో చేదించలేరు చేదించకుండానే ఆ సినిమా ముగుస్తుంది ఇక్కడ శ్రీధర్ రెడినడ హత్య మిస్టరీగా మారింది అయితే శ్రీధర్ రెడ్డి ఆయనపై వ్యక్తిగతంగా ఉన్న కక్షలు కారణమా లేకుంటే ఆయనకు కొన్ని భూతగాదాలు ఉన్నాయని చెప్తున్నా అంశాలు వాస్తవామా అనే వాటిపై ఎలాంటి స్పష్టత ఇప్పటివరకు లేదు లేకపోగా ఆయన శవాన్ని పరామర్శించినటువంటి నాయకులు ఆరోపిస్తున్న అంశాలు రాజకీయ నాయకుల మాటలలో అవి తారాస్థాయికి చేరుకున్నాయి ఒకరిపై ఒకరు సోషల్ మీడియాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ ఆధారాలు లేని అంశాలపై ఎక్కువ ఫోకస్ చేయడం ఆ మిస్టరీని ఛేదించకపోవడం వల్ల అది అలాగే కొనసాగుతున్నదని చెప్పవచ్చు అయితే ప్రధానంగా శ్రీధర్ రెడ్డి హత్య జరిగి ఐదు రోజులు దాటినప్పటికి ఇప్పటివరకు దోషులు ఎవరని పోలీసులు చేదించకపోవడం వెనకాల చూస్తే హత్య ఎంత పగటిబందిగా చేసారో అర్థం అవుతుంది అయితే ఈ హత్యను రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయించడాని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక నాయకులైనటువంటి తారక రామారావు , ఆ పార్టీకి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆరోపణలు చేశారు హత్యగావించిన రోజే పెద్ద ఎత్తున చిన్నంబావి నుండి లక్ష్మి పెల్లి గ్రామం వరకు జులుసు తీసి విమర్శలు చేశారు శ్రీధర్ రెడ్డి శివానికి పూలమాలలు వేసి వీరు నివాళులర్పించారు. అనంతరం జరిగిన పరిమాణాలను ఇప్పటివరకు మనం గమనిస్తే ఈ హత్య ఉదాంతం రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంచలనంగా మారిందని చెప్పవచ్చు దీనిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన విమర్శలను అదే స్థాయిలో జూపల్లి కృష్ణారావు మంత్రి ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రెస్ మీట్ లు పెట్టి ఖండించడం జరిగింది. కానీ ఇప్పటివరకు శ్రీధర్ రెడ్డిని హత్య చేసినటువంటి వ్యక్తులను మటకం పట్టుకోలేదు దీనికి సంబంధించి ఆ గ్రామంలో పోలీస్ పికెటు చేసి ప్రతి ఇంటిలో ఎంతమంది కుటుంబం ఉన్నారు. రోజు ఎవరైనా కొత్తవారు ఈ గ్రామానికి వస్తున్నారా అని వారు తనిఖీలు నిర్వహించారు. ఆ గ్రామానికి వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించి ఆ గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు అక్కడ ఏమి జరుగుతున్న అంశాన్ని నిఘా పెట్టి దాదాపు 100 మంది అనుమానితుల సెల్ ఫోన్లపై నిగా పెట్టినట్లు సమాచారం వారికి ప్రతిరోజు ఫోనులో వాకబు చేస్తున్నట్లు తెలిసింది అదేవిధంగా రాజకీయ నాయకులపై కూడా నిగా పెట్టినట్లు తెలిసింది అయినా కూడా ఇప్పటివరకు నిందితులను పట్టుకోవడం ప్రజలలో ఈ హత్య ఉదాంతం ఒక చర్చనీయాంశంగా మారింది ఈ విషయం ఇలా ఉంటే మంత్రి జూపల్లి కృష్ణారావు పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసినటువంటి విమర్శలు ఏదైతే ఈ హత్యను రాజకీయ హత్యగా చిత్రీకరించి ప్రజలలో లేనిపోని భయ్యా ఆందోళనలు సృష్టించినరని ప్రజలు అంటున్నారు. అయితే ప్రధానంగా గంట్రావుపల్లిలో జరిగిన పొలం తగాదా అంశాలలో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని కూడా బజారుకు విడిచి రాజకీయాలకు పోటీపడుతున్న రాజకీయ నాయకులు అభివృద్ధిలో పోటీ పడితే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని వీటిని గమనిస్తున్న ప్రజలు వాపోతున్నారు.

శ్రీధర్ రెడ్డి శవానికి నివాళులర్పిస్తున్న కేటీఆర్, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ (ఫైల్)

గ్రామంలో హత్యకు సంబంధించిన అంశాన్ని తెలుసుకుంటున్న వనపర్తి ఎస్పీ రక్షిత కే మూర్తి

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

అమరచింత మే 28 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. అమరచింత పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సవరన్న గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో భాధపడుతున్న ఆయనను మంగళవారం ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి , అయూబ్ ఖాన్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏండ్లుగా సేవలందించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళగా అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే, వాకిటి శ్రీవారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై
రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఉప్పునుంతల,మే 28 ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల విషయంలో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని దేవదారికుంట తండాలో మండల విస్తీర్ణ అధికారిణి మంజుల సూచించారు. మంగళవారం ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారికుంట తండాలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించే పంటలు పత్తి, మొక్కజొన్న పలు రకాల విత్తనాలపై రైతులు నకిలీ విత్తనాలు తీసుకోకుండా జాగ్రత్తలు వహించాలని విత్తనాలు కొనే సమయంలో రసీదు తీసుకోవాలని పంటకాలం పూర్తయ్యేంత వరకు రసీదును భద్రపరచుకోవాలని ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవూఫ్, రైతులు రతన్‌సింగ్, వి.బాలు, పుల్య, సేవ్య, పంతుల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల నడుమ
పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తెల్కపల్లి,మే 28 ప్రభాతవార్త : ఆనందోత్సాహాల నడుమ, అన్ని బంధాల కన్నా స్నేహబంధం అపురూపమైనది, స్థిరమైన దని ప్రభుత్వ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అన్నా రు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998, 1999 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ స్నేహబంధం ఎంతో విలువైందని అన్నారు. తమతో పాటు చదివిన పేద స్నేహితులకు సహాయం చేసి ఆదుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధనలు చేసిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎస్. మోషన్న, బి.బక్కయ్య, కాసిం, దామోదర్‌రెడ్డి, డి. రాములు, గోవర్ధన్‌రెడ్డి, పీఈటీ బాలకృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో బొడ్రాయి వార్షికోత్సవం

ఉప్పునుంతల, మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతలలో జూన్ 1వ తేదీన బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బొడ్రాయి నిర్వహణ కమిటి సభ్యులు, దేవస్థాన కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. జూన్ 1న శనివారం ఉదయం 8 గం.లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అన్ని దేవత విగ్రహాలకు అభిషేకాలు, విశేష అలంకరణలు, ఉదయం 10 గం.లకు బొడ్రాయికి ప్రతి ఇంటినుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం, ఉదయం 11 గం.లకు ఆలయ ప్రాంగణంలో మూలమంత్ర వాహనములు, హోమం తదుపరి పూర్ణాహుతి, మహా నివేదన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటి వివరించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 3 గం.ల సమయం నుంచి బోనాల కార్యక్రమం అన్ని కులాల వారితో నిర్వహించబడుతుందని వారు వివరించారు. ఈనెల 30,31 జూన్ 1న గ్రామ నడిబొడ్డున ఉన్నకోటా బురుజు వద్ద భక్త సిరియాళ అనే నాటక ప్రదర్శన కళాకారులచే నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు గ్రామపెద్దలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

భూత్పూర్‌లో వివాహిత అదృశ్యం..!!

భూత్పూర్,మే 27,ప్రభాతవార్త : కూతురికి ఘనంగా పెళ్లి చేసి అత్తారింటికి పంపుదామని కూతురుతో సహ భూత్పూర్‌కు వచ్చి భూత్పూర్ బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురుచూస్తూ తన దృష్టి మరల్చిన తండ్రిని బురిడి కొట్టించి అదృశ్యమైన వివాహిత ఉదంతమొకటి సోమవారం భూత్పూర్ బస్టాండ్‌లో చోటుచేసుకుంది.భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం తిమ్మాజీపేట మండలం గొరిట గ్రామానికి చెందిన గొల్ల పల్లె శంకరయ్య తన కూతురైన నాగమణిని క్రిందటేడాది మూసాపేట గ్రామానికి చెందిన శంకర్‌కు ఇచ్చి వివాహం చేశాడు.శంకరయ్య తన కూతురైన నాగమణిని మూసాపేటకు అత్తారింటికి పంపుదామని కూతురిని తోడ్కుని సోమవారం మధ్యాహ్నం భూత్పూర్ బస్టాండ్ కు వచ్చాడు.కాగా తండ్రి మూసాపేట బస్సుకోసం భూత్పూర్ బస్టాండ్‌లో ఎదురుచూస్తూ తన దృష్టిని మరల్చగా కూతు రైన నాగమణి తన తండ్రిని బురిడి కొట్టించి అదృశ్యం కాగా,దిగ్భ్రాంతికి లోనైన తండ్రి శంకరయ్య బస్టాండ్‌లో పలుచోట్ల వెతికి ఇంటికి చేరుకుని గ్రామంలో,చుట్టుపక్కల బంధువుల ఇంట్లో వెతుకగా నాగమని ఆచూకి దొరకక పోగా భూత్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.అదృశ్యమైన వివాహిత నాగమణి తండ్రి పల్లె శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.తన కూతురు అదృశ్యంపై తమ గ్రామానికి చెందిన నీళమొల్ల వెంకటేష్‌పై అనుమానముందని శంకరయ్య పోలీసులకు సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

వనపర్తి ప్రతినిధి మే 28 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి రాములు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రిజర్వేషన్లు ఆస్తిలో మహిళలకు వాట, గ్రామాల అభివృద్ధి కొరకు పక్క ఇంట్లో, రెండు రూపాయల కిలో బియ్యం, మధ్యాహ్నం భోజనం పథకం, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా , అప్పట్లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్టీ రామారావు కృషి చేశారని, బడుగు బలహీన వర్గాలకు చట్టసభలో అవకాశం కల్పించి , ఉన్నత పదవులు కూర్చోపెట్టిన నాయకుడుగా, ఆనాటి కాంగ్రెస్ పార్టీని ఓడించిన ఘనత ఎన్టీ రామారావుకు దక్కిందని అన్నారు. , ఎన్టీఆర్‌కి భారతరత్న అవార్డు ఇవ్వాలని , బాలకృష్ణ అభిమానులు , ఎన్టీఆర్ అభిమానులు , కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎండి దస్తగిరి , ఆవుల శ్రీను, డి. బాలరాజు ఘణపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల రాధాకృష్ణ , మోజర్ల బాలయ్య. సింగల్ విండో డైరెక్టర్ హుస్సేను, జగత్ పల్లి బాలరాజు , మ్యాదరి బాలయ్య, కొత్త గొల్ల శంకర్, జి. కృష్ణయ్య గోపాలకృష్ణ, చిట్యాల బాలరాజు, చిన్నయ్య, బాలకృష్ణ ఫ్యాన్స్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

తలుపునూరు గ్రామంలో లోపించిన పారిశుధ్యం..

- ఇండ్ల మధ్యన ఉన్న మురుగునీరు
- పట్టించుకోని అధికారులకు గ్రామపంచాయతీ
- సిబ్బంది చెప్పిన ప్రయోజనం లేదు
- ముందే వ్యాధుల కాలం

తలుపునూరు గ్రామంలో ఉన్న మురుగునీరు

రేవల్లి మే 28 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా రేవల్లి మండలం పరిధిలోని తలుపునూరు గ్రామంలో పారిశుధ్యం లోపించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల తీరు అలాగే అక్కడి పరిసరాలు చూస్తే అర్థమవుతుందని చెప్పవచ్చు వార్డులలో పేరుకుపోతున్న చెత్తకుప్పలు అలాగే మురుగునీరు ను చూస్తే పాశుధ్యాన్ని పట్టించుకోన్నట్లు స్పష్టం అవుతుందని గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన సిబ్బంది గాలికి వదిలేసి నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి అదేవిధంగా ఇంకా పూర్తిస్థాయిలో పాశుద్ధ్యం పై ధృష్టి సారించినట్లు కనిపించడం లేదు వివరాల్లోకి వెళితే తలుపునూరు గ్రామంలో నివాస గృహంలలో ప్రక్కన వార్డులో పరిస్థితి ఆధ్వానంగా తయారయింది మురికి కాలువలో వేసిన చెత్తను రోడ్లపైనే వేయడంతో చెత్త పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి అదేవిధంగా మురుగు కాలువులు మురికి నీటితో నిండిపోయి కంపు కొడుతున్న పట్టించుకోరా అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ వ్యాధులు మలేరియా ఇటువంటి వ్యాదులు పొంచి ఉండే ప్రమాదం ఉంది వీధిలో కాలువలు మురుగు నీటితో నిండి వీధి అంతా కంపు కొడుతుందని గ్రామ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. మురుగు కాలువల కంపు భరించలేక పోతున్నామని వాపోతున్నారు. ఇలా లేనిపోని వ్యాధులు సోకి ఆసుపత్రి పాలవుతున్నామని గోడు వినిపించుకోండి పారు అని అదికారులను ప్రాదయపడుతున్నారు. రోజులు గడుస్తున్న కాలువలో పూడికి తీయడం గ్రామపంచాయతీ సిబ్బంది మర్చిపోయారని పలుమార్లు అదికారులకి విన్నపించుకున్న పట్టించుకోవడంలేదని చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు వెంటనే తీసుకోవాలని తలుపునూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అమరచింతలో ఫర్టిలైజర్ షాపును తనిఖీ నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు.. కొంకనివాని పల్లె గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు

అమరచింత మే 28 ప్రభాతవార్త : రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి, దామోదర్ రైతులకు కోరారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఫర్టిలైజర్ షాపులు రికార్డులను, విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం సీజన్ లో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే షాప్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని ఆయన ఫర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు. అలాగే వర్షాకాలం పంట వేసుకునే రైతులు లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణాలలో విత్తనాలను కొనుగోలు చేయాలని, అలాగే రైతులు కొనుగోలు సమయంలో షాపు యజమానులతో రసీదు పొందాలని ఆయన రైతులకు కోరారు. ఆయా గ్రామాలలో రైతులను మోసం చేయడానికి నకిలీ విత్తనాలు సరఫరా చేయడానికి వస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన ఆయా గ్రామాల రైతులను కోరారు. ఎరువుల దుకాణంలో విడిగా ఉన్న సంచులలో విత్తనాలను రైతులు కోనుగోలు చేయరాదని సంబంధించిన కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను రైతులు కొనాలని ఆయన కోరారు. అలాగే నకిలీ విత్తనాల పట్ల మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే నకిలీ విత్తనాల పై రైతులకు మండలంలో మిట్ట నందిమల్ల, కొంకనివాని పల్లె గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వినయ్ కుమార్, ఏఈఓలు రాజేష్, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను
అభినందించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

కరాటేలో బ్లాక్ బెల్ట్‌ను సాధించిన విద్యార్థులను అభినందించిన జెడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి మే 28 ప్రభాతవార్త : కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య మంగళవారం అభినందించారు. కరాటే విద్యార్థులకు అప్గ్రేట్ బెల్ట్ టెస్టులో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డ్రాగన్ షోటోకన్ కరాటే విద్యార్థులకు అప్గ్రేట్ బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ బెల్ట్ టెస్ట్‌లో గద్వాల పట్టణానికి చెందిన అక్షయ్, వరుణ్, మితిలేష్, నరేష్ లు బ్లాక్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థులను బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్ అర్బన్ ప్రెసిడెంట్ ఎం.డి అర్ఫాత్ లను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అభినందించారు. అనంతరం కరాటే విన్యాసాలతో విద్యార్థులు కనువిందు చేసి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ కరాటే నైపుణ్యంతో పాటు విద్యలో కూడా రాణించి, తల్లిదండ్రులకు, విద్య గురువు లకు మించి పేరే ప్రఖ్యాతి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మన్న, తుమ్మల నర్సింహులు, పాతపాలెం ఆనంద్ గౌడ్, బంగి నవీన్, ఎంపిటిసి లోకన్న, కేటిదొడ్డి రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నందమూరి 101వ జయంతి

కొత్తకోట మే 28 ప్రభాతవార్త : కొత్తకోట మండల కేంద్రంలో మంగళవారం నందమూరి తారక రామారావు 101వ జయంతిని అభిమానులు కార్యకర్తలు మిత్రులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాల్లు ఆర్పించారు. అనంతరం నందమూరి తారకరామారావు చేసిన సేవలను కనియాడారు . ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఇన్చార్జి జనార్ధన్, కొత్తకోట నాయకులు ఏం కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ జనార్ధన్ గౌడ్, శ్రీరాములు, జగ్గన్న, చంద్రమోహన్, భాస్కర్, కానాయపల్లి శ్రీనివాసులు, తోట సత్యనారాయణ, ఆంజనేయులు, అంజి ఎస్ ఈశ్వరయ్య, దేవరకొండ భాస్కర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారావు పై నిందలు వేసే ముందు చరిత్రను తెలుసుకోవాలి..

వనపర్తి జిల్లా ఎంపీటీసీల కన్వీనర్ ఇంద్రకంటి వెంకటేష్

వీపనగండ్ల మే 28 ప్రభాతవార్త : గత వారం చిన్నంబావి మండలం లక్ష్మి పల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి హత్య గురించి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కొల్లాపూర్ బీరం హర్షవర్ధన్ మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు రాష్ట్ర మంత్రివర్యులు ఈ హత్య చేయించారని వారు అనుచరులే చేశారని కృష్ణారావు పై నింద చేయడం తగదని వనపర్తి జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ ఇంద్రకంటి వెంకటేష్ హెచ్చరించారు. ఆయన మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఒక నాయకుడి మీద నిందలు వేసేటప్పుడు ఆ నాయకుడి వ్యక్తిగత జీవితం గాని లేదా రాజకీయ జీవితం గాని తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుంది అని ఆయన అన్నారు. ఇక్కడ ప్రజల చేత తిరస్కరించబడి ఓడిపోయిన వ్యక్తి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆయన రాజకీయ జీవితమే ఒక అబద్ధం ప్రజలను మోసం చేసి గెలిచిన పార్టీని మోసం చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నదని అబద్ధం చెప్పి తను మాత్రం కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. అట్లాంటి వ్యక్తి మాటలు విని కేటీఆర్ గాని ప్రవీణ్ కుమార్ గాని ఈ ప్రాంతానికి వచ్చి మచ్చలేని నాయకుడు జూపల్లి కృష్ణారావు మీద నిందలు వేస్తున్నారు. మీ మాయపు మాటలు మీ బూటకపు మాటలు ప్రజలు నమ్మరు కాబట్టే మిమ్మల్ని తిరస్కరించి ఫామ్ హౌస్ లకు పరిమితం చేశారు అయినా మీరు మారలే శ్రీధర్ రెడ్డి హత్యకు సంబంధించిన నిందుతులను కఠినంగా శిక్షించాలని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అదేవిధంగా ఎంపీ అభ్యర్థి నాగర్‌కర్నూల్ మల్లు రవి పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది కాబట్టి మీరు చౌకబారు రాజకీయాలు చేస్తూ మచ్చలేని నాయకుడు జూపల్లి కృష్ణారావు నిందిస్తే మిమ్మల్ని తెలంగాణ ప్రజలు ఈ ప్రాంతంలో తిరుగనియరు అని ఆయన హెచ్చరించారు.

శ్రీనిధి రుణాలతో జీవనోపాదులు మెరుగు..

మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ మహేంద్రకుమార్

హాజరైన మహిళా సంఘాల సభ్యులు

తెల్కపల్లి,మే 28 ప్రభాతవార్త : శ్రీనిధి రుణాలతో మహిళా సంఘాలలో ఉన్న కుటుంబాల జీవనోపాదులు మెరుగై ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని రీజినల్ మేనేజర్ మహెంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో శ్రీనిధి రుణాలపై అవగాహన సెర్స్ అధికారులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 2024,25 సంవత్సరానికి సంబంధించిన నాలుగు కోట్ల 60 లక్షలు టార్గెట్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు 1 కోటి 10 లక్షల రుణాలు ఇప్పించడం జరిగిందని 20 లక్షల రుణాలు ట్యాబ్ సహాయంతో ఐరిష్ ద్వారా కంటి పాపతో రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాల మంజూరు స్త్రీ నిధిలో నూటికి వడ్డీ 92 పైసలు ఉంటుందని వాయిదాల ప్రకారం 60 నెలలలో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఫైనాన్స్, శ్రీనిధి మేనేజర్ నాగరాజు, ఏపీఎం నిరంజన్, అనిల్ సిసి నిరంజన్, విఓఎ అరుంధతి, రాము, గట్టు రాయిపాకల రాకొండ, తెల్కపల్లి గ్రామ సంఘాలలోని స్వయం సహాయక సంఘాల లీడర్లు స్వరూప, తార, మహిళా సంఘాలు ఉమా, సరస్వతి, ఝాన్సి, ఎల్లమ్మ, మహిళా సంఘాల సభ్యులు మానస, శివలీల, అంజనమ్మ, అనసూయ, ఉషమ్మ, పల్లవి, పార్వతమ్మ పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్
ప్రగాఢ సానుభూతి:జిల్లా ఎస్పి

సతీమణి రత్నమాలను ఓదారుస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి ప్రతినిధి మే 28 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బి విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఆదివారము రోజున గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.ఆనంద్ హెచ్‌సి నంబర్ 1918 కుటుంబానికి వనపర్తి పట్టణంలో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర ఎస్పీ రక్షిత కె మూర్తి, ఐపిఎస్ నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖార్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు. పోలీస్ సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్నమాల ను ఎస్పీ ఓదారుస్తు తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు , సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ జె వెంకటేశ్వరరావు, డీసీ ఆర్.బి డిఎస్పీ కృష్ణ కిషోర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య , జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏ కార్యాలయంలో అవినీతి..

మొదటి పేజీ తరువాయి భాగం..

గుర్తించారు. వారినుంచి అవినీతి కార్యకలాపాలకు సాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్టీఏ ఏజెంట్లు అతీక్, లతీక్‌తోపాటు మహబూబ్‌నగర్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తి తన కారుతో డ్రైవింగ్ టెస్టు కోసం వచ్చిన వారి నుంచి రూ.150- 200 వసూలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపా రు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కొంత మంది సిబ్బందికి సంబంధించిన ఖాతా వివరాలు చూస్తే అనుమానాస్పదంగా ఉందని తెలిపారు. ఆర్టీఏ కార్యాలయంలో ఎవరికి ఎలాంటి లంచం ఇవ్వాల్సిన పని లేదని, ఎవరైనా లంచం అడిగితే తనను ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత సీఎం ఎన్టీఆర్

●గద్వాల జిల్లా టిడిపి అధ్యక్షులు బోయ రాములు

గద్వాల ప్రతినిధి మే 28 ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత సీఎం ఎన్టిఆర్ అని ఎన్టిఆర్ వల్లనే బీసీ, ఎస్సి, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం వచ్చిందని గద్వాల జిల్లా టిడిపి అధ్యక్షులు బోయ రాములు అన్నారు. ఎన్టిఆర్ టిడిపిని స్థాపించి పేదలకు స్వాతంత్ర ఫలాలు అందించారని అన్నారు. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం తెచ్చరన్నారు. బీసిలకు, ఎస్సిలకు, ఎస్టీలకు, స్థానిక సమారిజర్వే షర్లు ఇచ్చారు అన్నారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 వ జయంతిని పురస్కరించుకొని గద్వాల తోలుగు దేశం పార్టీ ఇంచార్జీ గంజిపేట రాయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెనుగోని పల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రవి యాదవ్, నందమూరి బాలకృష్ణ జిల్లా అభిమాన సంఘం అధ్యక్షుడు వెంకటన్న, జిల్లా లీగర్ సెల్‌అధ్యక్షులు రాంబాబునాయుడు, పూటూరు వెంకటన్నపేపర్ నరసింహులు ,గంజిపేటరాజు, తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

దివంగత సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న బోయ రాములు

ఘనంగా సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి

సురవరం ప్రతాప్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చీర్ల విజయ్ చందర్

వనపర్తి ప్రతినిది, మే 28 ప్రభాతవార్త: వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ సోషల్ మీడియా కన్వీనర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి సురవరం ప్రతాప్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ...సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజక వర్గానికి మొట్టమొదటి ఎమ్మెల్యేగా సేవలు అందించారు తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్యానికి మారుపేరుగా నిలిచి రచయితగా హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యునిగా గోలకొండ పత్రిక వ్యవస్థాపకునిగా ఈ ప్రాంతానికి విశిష్ట సేవలు అందించారు. ఆయన జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారంగా ఉంది వనపర్తి అభివృద్ధి పాటు పడ్డారు ఆయన ఆశలను కొనసాగిస్తాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, జయసుధ మదు గౌడ్, నక్క రాములు, లక్కాకుల సతీష్, నందిమల్ల శ్యామ్ , మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెం కొండ, రాజసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అమ్మడి రమేష్, ఏ ఆర్ గౌడ్, ప్రసాద్ రాంబాబు, చుక్క రాజు, డాక్టర్ లతీఫ్, అఖిల్, రఘుయాదవ్, ప్రతాప్‌రెడ్డి, ఆదిత్య ప్రసాద్, రవి ప్రసాద్ చిరంజీవి, రాజు, షకీల్, మహమూద్, వెంకటేష్, లతీఫ్ కొరటి నరేష్, అస్లం పాల్గొన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి టౌన్ మే 28 ప్రభాతవార్త: సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, వనపర్తి మొట్టమొదటి శాసనసభ్యులు సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ రాజకీయ ,సాంస్కృతికంగా, పత్రిక సంపాదకుడిగా పేరు గడించిన వ్యక్తి ఇంత గొప్ప నాయకుని మనం వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలి అని వారు కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వారి ఆశయాలను కొనసాగిస్తూ వారు చేసిన సేవలను స్మరించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్, రాగి వేణు, మండల అధ్యక్షులు నారాయణ, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెంటన్న యాదవ్, విజయకుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, సేవదళ్, జానకి రాములు, ఎండి బాబా, హనీస్, అబ్దుల్లా, జానంపేట, నాగరాజు, మెంటే పల్లి రాములు, ఎల్లయ్య, సురేష్ గౌడ్, సహదేవుడు, కృషాకరరెడ్డి, గడ్డంవినోద్ ,నరసింహా, చంద్రశేఖర్, బాలరాజు, నవీన్ నాగార్జున , ఎన్ఎస్‌యుఐ చరణ్, రవి కార్తీక్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ

●పంచాయతీ కార్యదర్శులకు గాయాలు

ఢీకొన్న కార్లు

మహ్మదాబాద్, మే 28 ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నలుగురు పంచాయతీ కార్యదర్శులు గండీడ్ మండలంలో ఎంపిడిఓ కార్యాలయానికి కారులో వెళ్తుండగా అంచన్‌పల్లి గేటు దగ్గరగా ఎదురుగా వస్తున్న మరో కారు టిఎస్ 11 ఇఆర్ 7860 నంబర్ గల కారు డ్రైవర్ అజాగ్రత్తగా అతి వేగంగా వచ్చి పంచాయతీ కార్యదర్శులు ప్రయాణిస్తున్న కారును ఢీకొనగా పంచాయతీ కార్యదర్శులకు గాయాలయ్యాయి. కావున మహ్మదాబాద్ కార్యదర్శి రాఘవేంద్రరెడ్డి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

అయ్యప్పరెడ్డి వార్షికోత్సవంలో పాల్గొన్న.. బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

వనపర్తి టౌన్ మే 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో శ్రీ రాఘవేంద్ర ఆసుపత్రిలో కీర్తిశేషులు అయ్యప్పరెడ్డి వార్షికోత్సవంలో సందర్భంగా నివాళి అర్పించిన నాగర్‌కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ఈ సందర్భంగా వారి కుమారుడు డాక్టర్ రాఘవేందర్ పేదల కోసం ఆసుపత్రి ఆవరణలో 30 రూపాయలకే భోజన వసతి అందరికీ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక ఆసుపత్రిని దేవాలయ స్థానంలో నిర్మించి ప్రజలకు సేవలను ఇస్తునందుకు రాఘవేందర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు వేమారెడ్డి, కృష్ణకుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో మరింత అభివృద్ధి చేస్తాం

◆ మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం ◆ జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 28 ప్రభాతవార్త: జడ్చర్ల మిని స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తామని, మరిన్ని వసతులు కల్పించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని జిల్లా యువజన క్రీడా విభాగం అధికారి శ్రీనివాస్ అన్నారు. జడ్చర్లలోని డా. బిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని మిని స్టేడియంను ఆయన సందర్శించారు. మిని స్టేడియంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపులు, అథ్లెటిక్ క్యాంపులలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో మాట్లాడారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వాకర్స్‌తో కాసేపు ముచ్చటించారు. వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్ పౌచ్‌సునిల్, మోయిన్, శ్రీనివాస్, అబ్దుల్లా, అన్సారి, రాములు, శ్రీను, రవి, చెన్నయ్యతో పాటు వాకర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్టేడియంలో వసతులను పరిశీలిస్తున్న జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీనివాస్

ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

◆ డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర

లింగాల, మే 28 ప్రభాతవార్త: విధుల పట్ల ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిసిహెచ్‌ఎస్ డా. రమేష్‌చంద్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, కంప్యూటర్ గది, ల్యాబ్ టెక్నిషియ్, పేషంట్ వార్డు తదితర గదులను పరిశీలించారు. వార్డులో ఉన్న పేషంట్‌ను సరైన వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డిసిహెచ్‌ఎస్ డా. రమేష్‌చంద్ర మాట్లాడుతూ ఆసుపత్రిలో సరిపడా గదులు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని వైద్యాధికారికి సూచించారు. ఇప్పుడు ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తుండడంతో ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని, మందులు లేకుంటే ఎంత అవసరమో లిస్టు తయారీ చేసి పంపాలన్నారు. ఆసుపత్రిలో జనరేటర్ ఉంటే పని చేయకపోయినా దానికి సంబంధించిన బిల్లుల కోసం లెటర్ తయారు చేసి పంపాలన్నారు. ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది తప్పకుండా డ్రస్సును తప్పనిసరిగా ధరించాలని హెచ్చరించారు. ఆసుపత్రిలో పనిచేసే ప్రతి సిబ్బంది కూడా సమయ పాలన పాటించి సరైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో సరైన వైద్యం అందుతుందా అని తెలుసుకుంటున్న డిసిహెచ్‌ఎస్

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

వనపర్తి ప్రతినిధి, మే28 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపే బిసి కులాల గణన జరిపి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆరు నెలలు పూర్తి కావస్తున్నా బిసి కులాల గణన చేపట్టకుండా కాలయాపన చేస్తూ సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయడం వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలగణన చేపట్టి , పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల బిసి సేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షులు, కురుమూర్తి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏవో భానుప్రకాష్‌కి మెమోరండం ఇస్తున్న బూరుగుపల్లి కృష్ణ యాదవ్

గ్రామీణ స్థాయి యువకులు క్రీడల్లో రాణించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో గత మూడు రోజుల నుంచి కల్వకుర్తి ప్రీమియర్ లీగ్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. క్రికెట్ పోటీలను నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి మంగళవారం సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకొని బహుమతులను సమకూర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు క్రీడల్లో రాణించాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం టోర్నీ నిర్వాహకులు సుంకిరెడ్డివరప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు రవికాంత్, తాలూకా అధ్యక్షులుఅనిల్‌గౌడ్, వివిధమండలాల యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు బాలరాజు, రాజశేఖర్, దళపతిగౌడ్, సీనియర్ నాయకులు శ్రీరాములు, నరేందర్, హసన్, గణేష్, శ్రీపతిరాజు, పర్శపాకుల రమేష్ ఉన్నారు.

క్రీడాకారులతో సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి

గుర్తింపు పొందిన డీలర్ల ద్వారానే

రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి

●క్లస్టర్ వ్యవసాయ అధికారి మౌనిక

ఇటిక్యాల, మే 28 ప్రభాతవార్త: గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల ద్వారానే రైతులు వానాకాలం పంట సాగుకు విత్తనాలు కొనుగోలు చేయాలని ఈ వానాకాల సాగుకు విత్తన కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపురం క్లస్టర్ పరిధిలో ఉన్న తిమ్మాపురం, వ్యవసాయ విస్తరణాధికారి బి. వీరాపురం, ఆర్. గార్లపాడు గ్రామాలను సందర్శించి, రైతులకు ఏఈఓ మౌనిక విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పించారు. రైతులు వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న వేళ ముందస్తుగా రైతుకు అవసరమైన మొదటి ప్రాధాన్యత విత్తనం కాబట్టి రైతుల తొందరపాటు వల్ల చాలా నష్టపోతున్నారని అలా నష్టపోకుండా రైతులు విత్తనం కొనుగోలు చేసేటప్పుడు ముందస్తుగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ పాటించాలని దుకాణాలలో లూజుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాని రైతులు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అలాగే మనం కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్టు, రసీదును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. అంతేకాక వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఈ వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న ప్రతి రైతులు ఈ ముందస్తు జాత్రలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

●మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 28 ప్రభాతవార్త: అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌గర్ మున్సిపాలిటీ పరిధిలో కుమ్మరి వాడలోని హైస్కూల్‌లో ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. పాఠశాలలో టాయిలెట్‌వసతి తాగునీటి వసతి, సౌకర్యం కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశాల మేరకు రామయ్యబౌలివద్ద ప్రధాన రహదారి పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణాన్నిసీజ్ చేశారు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లోని కలెక్టర్ బంగ్లా వద్ద విద్యార్థులకు పంపిణీ చేసేయూనిఫామ్స్ కటింగ్ తయారీని కమిషనర్ పరిశీలించారు. యూనిఫామ్స్ నాణ్యతగాస్టిచ్చింగ్ చేయాలని ఆదేశించారు.

కుమ్మరి వాడ పాఠశాలలో పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్

విద్యార్థుల యూనిఫాం కుట్టే సెంటర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఎల్‌ఓసి అందజేత

అలంపూర్, మే 28 ప్రభాతవార్త: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన జోసెఫ్ రాజ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయాన్ని ఎమ్మెల్యే విజేయుడు దృష్టికి తీసుకు రాగా అపరేషన్ నిమిత్తం రూ.4లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. మండళ వారం ఎమ్మెల్యే విజేయుడు బాధితునికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జోగులాంబ ఆలయధర్మకర్త వెంకటేష్ గోపాల్ రాజేశ్ మన శ్రీనన్న, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన నాయకులు వీరన్న అనా రోగ్యంతో బాధపడుతూ కర్నూల్ పట్టణంలోని హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఎమ్మెల్యే విజేయుడు స్థానిక నాయకుల తో కలిసి బాధితున్నిపరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేవెంటబీఆర్ఎస్‌నాయకులురఘురెడ్డి, గోపాల్ ఉన్నారు.

ఘనంగా బోనాల పండగ

లింగాల, మే 28 ప్రభాతవార్త: మండలంలోని అవుసలికుంట, కొత్త చెరువుతండా గ్రామాల్లో బొడ్రాయి పండగను ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి పండగ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామాల్లో బైండ్ల గిరిశక్తి పూజారి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగను ముందుగా మహిళలు బోనాలను అందంగా అలంకరించి తలపై ధరించి పురవీధుల గుండాబొడ్రాయి వద్దకు చేరుకునిభక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసం దర్భంగా గ్రామంలోప్రజలు సుఖ సంతోషాలతో ఉండి పంటలు బాగా పండాలని కోరారు. కార్యక్రమంలోగ్రామస్తులు, భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తిరూరల్, మే 28 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పాలెపు రాములు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. పాలెపు రాములు కుటుంబ పరిస్థితిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు ఉప్పల ట్రస్ట్ సభ్యులు వివరించడంతో రాములు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. మంగళ వారం మృతుడు కుటుంబాన్ని ఉప్పల ట్రస్ట్ సభ్యులు పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు దారమోని గణేష్, కొత్త బాలయ్య, ప్రభాకర్, రాజేష్, శ్రీకాంత్, రాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

కల్వకుర్తి, మే 28 ప్రభాతవార్త: నందమూరి తారకరామారావు 101వ జయంతి ఉత్సవాలను కల్వకుర్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి టీడీపీ నియోజకవర్గ నాయకులు యాదిలాల్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుల్లో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనిరంగంతో పాటు రాజకీయ రంగాల్లో రాణించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మంది ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. నందమూరి 101వ జయంతి ఉత్సవాలు నిర్వ హించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు.

ఎస్ఈ రిటైర్డు ఇంజనీర్ రంగారెడ్డి మృతి తీరని లోటు

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంతాపం

కల్వకుర్తి, మే 28 ప్రభాతవార్త: నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల సీనియర్ కన్సల్టెంట్ రంగారెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ హైటెక్స్‌లోని ఆయన అపార్ట్‌మెంట్‌లో రంగారెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల కాలు విరిగి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధకరమని, పాలమూరు నీటి పారుదల ప్రాజెక్టుల్లో వారి కృషి మరువలేనిదన్నారు. రంగారెడ్డి నాగర్ కర్నూల్ మండలం గన్యాగులకు చెందిన వారని, ఆయన మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తీసుకోవాలని సూచించారు. రౌండ్ల వారిగా ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్‌లైన్ నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈవిఎంలను కౌంటింగ్ హాల్‌కు తీసుకెళ్లేసమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఈవిఎంలు, ఎన్నికల సామాగ్రిని ఒకచోట భద్రపరచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన కౌంటింగ్ సజావుగా సాగేలా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. రాములు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

గద్వాలలో.. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ , అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్‌కు సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్‌లో ఇంచార్జిగా నియమించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్‌కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ్‌చందర్, ఎన్నికల విభాగం సూపరిండెంట్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో.. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, సీతారామారావు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వ

బొడ్రాయి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే28 ప్రభాతవార్త: నార్‌కర్నూల్ మండల పరిధి లోని తూడుకుర్తి గ్రామంలో నిర్వహించిన తృతీయ సంవత్సర బొడ్రాయి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ మన పూర్వీకులు సంస్కృతి సాంప్రదాయాలు నేటికి గ్రామాల్లో పాటిస్తూ భక్తి శ్రద్ధలతో ఆడపడుచులు బోనాలు అమ్మ వారికి సమర్పించడం గతం నుంచి వస్తున్న అచారమమన్నారు. భావి తరాలకు తెలిసే విధంగా తెలంగాణ సాంప్రదాయాలను నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బొడ్రాయి ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

జమ్ములమ్మ ఆలయంలో అధిక ధరలకు టెంకాయల విక్రయాలు?

గద్వాల ప్రతినిధి మే 28 ప్రభాతవార్త: టెంకాయ టెండర్ల పేరుతో జమ్ములమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర భక్తులు నిలువు దోపిడికి గురవు తున్న దేవాలయం అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు అంటు న్నారు. వివరాలలోకి వెళ్తే జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న జమ్ములమ్మా ఆలయం దగ్గర అధికారులు టెంకాయల విక్రయానికి ప్రతి ఎడాది వేలం పాట నిర్వహిస్తారు. ఆ తర్వాత వేలం పాట పాడిన కాంట్రాక్టర్ వేలంలో పాడిన ధర ప్రకారం టెంకాయలు అమ్మాల్సి ఉంటది. కానీ ఆలా కాకుండా సన్నగా ఉన్న టెంకాయలు తెచ్చి వారి ఇష్టానుసారంగా టెంకాయల విక్రహి స్తు భక్తులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అని పలువురు అంటున్నారు. 2 టెంకాలు 60/-చెప్పిన పూలు, అగర్భత్తులు అయితే జోడీ 100/- చొప్పున విక్రహిస్తున్నారు. భక్తులు అంతా ధర ఎందుకు అని అడగగా మాకు వేలం పాడిన వారు జాబితా 60/-చొప్పున ఇస్తారు. కాబట్టి మేము ఈ ధరకు ఇస్తం మీరు ఎవరికైనా చెప్పుకొండి అని గట్టిగ నోరుచేస్తూ మరి చెబు తున్నారు. అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక అక్కడ టెంకాయల విక్రహించే వారు చిన్న పిల్లలు కూడా ఉండడం విశేషం అయితే జమ్ములమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి తెలంగాణరాష్ట్రం నుండి కాకుండాకర్ణాటక,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర నుండి కూడా భక్తుల వస్తుంటారు. కావున ప్రభుత్వఅధికారులుచోరువ తీసుకొని తగు చర్యలు తీసుకోవల సిందిగా పత్రిక ముఖంగా భక్తులు కోరుతున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్,దేవాలయశాఖఅధికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

ఘనంగా సవరమ్మ జాతర ఉత్సవాలు

అమరచింత మే 28 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలో వెలసిన శ్రీ సవరమ్మ దేవత జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగా యి. మంగళవారం ఉదయం శ్రీ సవరమ్మ దేవత జాతర ఉత్సవాల సంద ర్భంగా శ్రీ అమ్మవారికి పూజరులు ఆభరణాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. శ్రీ సవరమ్మ జాతర ఉత్సవాలకు భక్తులు ఉదయం నుండి అమ్మవారిని దర్శించుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు నీటి వసతితో పాటు అన్ని సౌకర్యాలు ఆలయ నిర్వహకుల ఏర్పాటు చేశారు. అలాగే శ్రీసవరమ్మ దేవత జాతర ఉత్సవాల సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి , పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు సత్యారెడ్డి, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు

మిడ్జిల్,మే 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఈదమ్మకోట మైసమ్మ లాబీ షీలా బొడ్రాయి ప్రతిష్టించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకు న్న శుభ సందర్భంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించారు. మూడవరోజు మంగళవారం మహిళలందరూ వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరై ఈదమ్మ కోట మైసమ్మ దేవతలకు గ్రామంలో వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం బోనాలు సమర్పించారు. భక్తి శ్రద్ధలతో మొక్కు లు చెల్లించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని ఈదమ్మ దేవత దీవెనలు అందరికి ఉండాలని మొక్కు కున్నారు. బోనాల ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి జనుంపల్లి శశిరేఖ హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటి సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 28, ప్రభాతవార్త ఃఃః